# కథానిలయం
## రాచకొండ రచనాపురస్కార సమితి
సంయుక్త ఆధ్వర్యంలో

# రాచకొండ రచనా పురస్కారం 2010

వార్షికోత్సవ సభలో

విశాఖ బ్యాంక్ 'ఏ' కాలని : శ్రీకాకుళం

**తేది : 14 ఫిబ్రవరి, 2010 : ఆదివారం**

**సమయం : ఉ॥ 10.00 నుండి 02.00 వరకు**

| | | |
|---|---|---|
| అధ్యక్షులు | : | శ్రీ కాళీపట్నం రామారావు |
| ముఖ్యోపన్యాసకులు | : | శ్రీ భండారు శ్రీనివాసరావు |
| పురస్కార గ్రహీత | : | శ్రీ డి. వెంకట్రామయ్య |
| జమాఖర్చులు | : | శ్రీ కవన శర్మ |
| నిర్వహణ | : | 'రచన' శాయి |

అందరూ ఆహ్వానితులే!

సంపుటి:9
సంచిక : 10
ఫిబ్రవరి : 2010

207

పేజీలు : 100
వెల :
రూ.25/-


ముఖచిత్రం : **రాచకొండ రచనా పురస్కార గ్రహీత శ్రీ డి. వెంకట్రామయ్య**


చిరునామా : 1-9-286/2/P; "యడ్లపాటివారి ఇల్లు"; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్ - 500 044.
ఫోన్ : (ఆ) : 040 - 2707 1500 :: (ఇ) : 040 - 2707 7599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com ; www.rachana.net*



సంపాదకీయం..... 5

ప్రత్యేకరచన : నా రేడియో అనుభవాలు - డి. వెంకట్రామయ్య 6

## కథలు

అనగనగా ఒక మంచి కథ :: చికీర్ష - నూజివీటి చాగయ్య 12

కథాప్రహేళిక కథ :: లవ్ సాఫ్ట్‌వేర్ - ఎ.వి.రెడ్డిశాస్త్రి 31

తప్పుచేసి పప్పుకూడు - ప్రతాప రవిశంకర్ 40

పూలరెమ్మ - యం. రామకోటి 51

కథాపీఠం కథ :: దాహార్తులు - గిడుగు రాజేశ్వరరావు 58

కథాపీఠం కథ :: కొండ అద్దమందు.... - వి. రామలక్ష్మి 64

స్వధర్మం - ఎల్.ఆర్.స్వామి 66

## శీర్షికలు

పజిలింగ్ పజిల్ – 207 నిర్వహణ : డా॥ ఎన్. సురేంద్ర 8

సాహితీ వైద్యం – వసుంధర 42

## సీరియల్ రచనలు

ఉల్లాసంగా....ఉత్సాహంగా.... - వసుంధర 19

రాధాకళ్యాణం - అల్లాడ స్నేహలత 64

అమెరి'కాకమ్మ'కబుర్లు - వంగూరి చిట్టెన్ రాజు 96

## విశేష రచనలు

*రాచకొండ రచనా పురస్కార గ్రహీత శ్రీ డి. వెంకట్రామయ్య వ్యక్తిత్వం-రచనలు 71 - 89*
*వ్యాసకర్తలు : ఎ.బి.కె.ప్రసాద్ : భండారు శ్రీనివాసరావు : డా.జె.చెన్నయ్య : చంద్ర : వై.రాంబాబు & శాయి*

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు



వచ్చే సంచిక .....

'చందమామ' దాసరి సుబ్రహ్మణ్యంగారి సంస్మరణ సంచిక


The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika.
All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా


**మార్కెటింగ్**

**పచిపాల మార్కెటింగ్**
3-6-136/6, స్ట్రీట్ నెం. 17
హిమయత్‌నగర్,
హైదరాబాద్-29
ఫోన్ : 040 - 40077558
మొబైల్ : 9848630702

*సంపాదకుడు*
**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**

*అసోసియేట్ ఎడిటర్*
'హంసలేఖ'


***The Only Magazine Administered by Writers***

**వా**ళ్లిద్దరూ స్వీయనిర్దేశానుసారం విడి విడిగా ఉండిపోయి పాతికేళ్ల తర్వాత కలుసుకున్నారు. ఆ రోజు వాలెంటైన్స్ డే కావడం యాదృచ్ఛికం! ఆమె అతన్ని పెనవేసుకుని *'ఇన్నేళ్లయినా ఏం కొత్తగా లేదు'* అంటే అతను *'ప్రతిరోజూ నిన్ను కలవకుండా కలుస్తూనే ఉన్నానుగదా! నిన్ననే కదా మనం కలుసుకుంది....'* అంటాడు. అదీ ఇద్దరు ఒకటి కావడం – ఒకరు ఇద్దరు కావడం!

ఇద్దరు మనుషుల మధ్య విడదీయలేని సాన్నిహిత్యం ఏర్పడ్డానికి మూలాల సారూప్యం చాలు! వారి ఆలోచనలు, అభిలాషలు, అభిరుచులు, ఆదర్శాలు వేరు వేరు కావచ్చు. అవేవీ వారి సాన్నిహిత్యం మీద ఏమాత్రం ప్రభావం చూపవు. అలా సారూప్యం ఉన్న మిత్రులు ప్రతి ఒక్కరికీ ఉండే ఉండి ఉంటారు. నాకున్న అలాంటి అతికొద్దిమంది మిత్రులలో డి. వెంట్రామయ్య ముఖ్యులు. రోజూ కలిసినా, ఏళ్ల తర్వాత కలిసినా, గంటల తర్వాత కలిసినా కొత్తగా ఏం ఉండదు. అప్పుడప్పుడూ చంద్ర అంటూంటాడు – ఏంటోయ్ ఇన్నాళ్ల తర్వాత కనబడీ ఇంత మామూలుగా ఉంటావేంటని. అదంతే! దగ్గిరతనానికి దూరం దూరంగా ఉంటుంది మరి!

మా మిత్రుల అలవాట్లు వేరు వేరు కావచ్చు – కానీ మూలాలు ఒక్కటే! అవే మమ్మల్నిన్నేళ్లుగా కట్టిపడేసేయి. అలాంటి ఓ మిత్రుడి గురించి ఏం రాసినా 'బయాస్డ్'గానే అన్పించొచ్చు. కానీ తన జీవన పద్ధతిలోనూ, రచనల్లోనూ రాజీలేని నిబద్ధత కలిగిన వెంకట్రామయ్యగారు అంతే నిజాయితీతో తన రచనల గురించీ – తన గురించీ ఓసారిలా రాసుకున్నారు :

*"ప్రస్తుత సామాజిక, రాజకీయ వ్యవస్థల్లో వున్న దుర్నీతికీ, దుర్మార్గానికీ, దుష్టస్వభావానికీ బలైపోయిన నిస్సహాయుల, నిర్భాగ్యుల కథలే నే నెక్కువ రాశాను. వాళ్లు కూలివాళ్లు కావచ్చు, ముష్టివాళ్లు కావచ్చు, మధ్యతరగతికి చెందిన మామూలు మనుషులు కావచ్చు, మగాడి వంచనకి లోనైన మహిళలూ కావచ్చు – ఏమి రాసినా, ఎవరి గురించి రాసినా అందులో అసహజాలు, అబద్ధాలు, అభూత కల్పనలూ లేకుండా చూడ్డానికే రచయితగా నా సర్వశక్తులూ వినియోగించాను. పేరు కోసమో, ప్రైజు కోసమో, డబ్బు కోసమో నేను నమ్మిన సిద్ధాంతాన్ని వదులుకోలేదు. నాకు తెలిసిన నిజాలు చెప్పడం మానలేదు. వాస్తవాలనెప్పుడూ వక్రీకరించలేదు.*

*సామాజిక ప్రయోజనంగల రచన అన్నంత మాత్రాన – వస్తువుకి ఎంత ప్రాముఖ్యమిచ్చినా, రూపానికున్న ప్రాధాన్యాన్ని విస్మరించకూడదన్నది నా అభిప్రాయం. వస్తువుకీ, రూపానికీ మధ్య సరియైన సమన్వయం సాధించగలిగినప్పుడే ఆ రచన సార్ధకమౌతుందని నా నమ్మకం. ఇటువంటి సమన్వయాన్ని సాధించడానికే నేను కృషి చేసాను. కథలు కూడా పాఠకులకి ఆసక్తికరంగా, ఆహ్లాదకరంగా వుండొచ్చుననీ రుజువు చెయ్యడానికి నేను ప్రయత్నించాను.*

*కథలో వస్తు ప్రాముఖ్యాన్ని తగ్గించకుండానే కథనంలో అనేక ప్రయోగాలు చేశాను. అయితే నేను చెప్పదల్చుకున్న విషయాన్ని మరింత బలంగా, మరింత ఆసక్తికరంగా చెప్పడానికేతప్ప, కేవలం ప్రయోగం చేశాననిపించుకోవడం కోసం ప్రయోగాలు చెయ్యలేదు. నా భాష, నా శైలి, నా శిల్పం – నావిగానే వుంచుకోవడానికి కూడా నేను కొంత ప్రయత్నం చేశాను."*

ఇందులో ఒక్క అక్షరం కూడా సత్యదూరం కాదు. అందుకే –

అందరికీ ఆయన్ని తల్చుకోగానే "వార్తలు చదువుతున్నది డి వెంకట్రామయ్య" అన్న మాటలు విన్పిస్తాయి – పాఠకులకి "అది స్వర్గం... అది నరకం..." అన్న మాటలు కర్ణపుటాలను గింగుర్లెత్తిస్తాయి.

*అదీ ఆయన!!!*

శాయి **207**


**ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

# ఆకాశవాణిలో నా అనుభవాలు

శ్రోతల అదృష్టం కొద్దీ నాకు పాటలు పాడటం చేతకాదు. అందువల్ల ఆ వొక్కటే వొదిలేసి రేడియోలో ఇంకెన్ని రకాల పనులు చెయ్యొచ్చునో అవన్నీ చేశాను.

'రేడియో' అంటే నిన్నమొన్నటిదాకా 'ఆకాశవాణి' అనే అర్థం. ఎందుకంటే ఆ రోజుల్లో 'ఆకాశవాణి' (ఆలిండియా రేడియో) తప్ప దేశంలో మరో రేడియో ప్రసార వ్యవస్థ లేదు. మరి ఇప్పుడో? ప్రతి ప్రాంతంలోనూ, ప్రతి మహానగరంలోనూ ఎక్కడికక్కడ ప్రయివేటు రేడియో కంపెనీలున్నాయి. ఒకప్పుడు పూర్తిగా ప్రభుత్వ శాఖగా వున్న 'ఆకాశవాణి' గత పది పన్నెండేళ్ళుగా 'ప్రసార భారతి' అన్న పేరుగల, స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థ అధీనంలో పనిచేస్తోంది. 'ఆకాశవాణి' సోదర సంస్థ అయిన 'దూరదర్శన్' కూడా అంతే! 'ప్రసార భారతి' కి అవసరమైన నిధులు కేటాయించేదీ, ప్రత్యక్షంగా కాకపోయినా, పరోక్షంగానైనా దానిపై పెత్తనం చెలాయించేదీ మళ్ళీ ప్రభుత్వమే! అది వేరే సంగతి.

'రచన' కోసం నా రేడియో అనుభవాలు రాయమని నా మిత్రుడు 'శాయి' అడిగినప్పుడు లేక ఆదేశించినప్పుడు – 'అనుభవాలు రాసుకునేంత గొప్పవాడినా...' అన్న సందేహం వెలిబుచ్చాను. 'ఎవరి అనుభవాలు వారికుంటాయి... పర్లేదు... రాయండి'...అని సంపాదకుడి సమర్థన. నిజమే! నా అనుభవాలు నాకున్నాయి. 'ఆకాశవాణి – హైద్రాబాద్ కేంద్రం'లో కొద్దిమాసాలు తక్కువగా ముప్ఫయి నాలుగేళ్ళు పనిచేసిన అనుభవాలున్నాయి; తత్సంబంధమైన జ్ఞాపకాలూ ఎన్నో వున్నాయి.

నేనసలు రేడియోలో చేరటమన్నదే విచిత్రంగా జరిగింది. రేడియోలో వుద్యోగం చెయ్యాలని నేనెన్నడూ అనుకోలేదు. అసలు రేడియో కేంద్రమనేది ఎలా వుంటుంది, ఎలా పని చేస్తుంది, అందులో ఏ యే వుద్యోగాలుంటాయీ అన్న అవగాహన అణుమాత్రమైనా లేకుండానే 'ఆకాశవాణి'లో చేరిపోయాను. రేడియోలో చేరేనాటికి మా యింట్లో రేడియో లేదు. అసలు కరెంటే లేదు. మా వూరి మొత్తమ్మీద పది పన్నెండు ఇళ్ళకి కరెంటు కనెక్షన్ వుంటే, వాటిలో మూడు నాలుగు ఇళ్ళలో మాత్రం రేడియోలు వుండేవి. అవి కాక వూరి నడిరోడ్డుమీదున్న ఒకటి రెండు దుకాణాల్లో రేడియోలుండేవి. పల్లెటూళ్ళలోనే కాదు – చిన్న చిన్న పట్టణాల్లో సైతం ఇంట్లో రేడియో సెట్ వుండటమన్నది ఆ రోజుల్లో ఒక స్టేటస్ సింబల్!....ఒక లగ్జరీ! ....అప్పటి రేడియో సెట్లు ఇంచుమించు ఇప్పటి టెలివిజన్ సెట్ల సైజులో వుండేవి. అప్పటికింకా ట్రాన్సిస్టర్ రేడియోలు రాలేదు. కట్న కానుకల్లో భాగంగా, ఎవరైనా తమ అల్లుడికి రేడియో సెట్ బహూకరించారంటే ఆ రోజుల్లో అది చాలా

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

పి. వెంకట్రామయ్య

కథాపీఠం

# వాహ్యాళి

**_ఆశ, కోర్కె, ధనం – బాధాతప్త అన్నృతాలు._**
**_నీళ్లు మాత్రమే తప్తశాంతికి అమృతాలు!_** **_– వసుంధర_**

మాధవయ్య కిటికీని తొలిసారి తెరిచి బయటకు చూస్తూనే నవ్వుకొన్నాడు. చిన్నతనంలో ఏవో చిలిపి ఊహలు, కోరికలు అందరికీ ఉంటాయి. పెద్ద చెట్టు కొమ్మల్లో చిన్న ఇల్లు కట్టుకొని వుంటే ఎంత బావుంటుందో అనుకొనేవాడు. ఇన్నేళ్ళకు ఈ వృద్ధాప్యంలో ఆ ముచ్చట ఒక విధంగా తీరినందుకే ఆ నవ్వు.

సుమారుగా ఆరు నెలల క్రితం ఇంద్రప్రస్థం వచ్చాక ఐదు అంతస్తుల భవనంలోని నాలుగో అంతస్తులోని ఆ చివరి గది తన నివాసమైంది. దానికి తూర్పున చిన్న బాల్కనీ, దక్షిణ దిశగా ఒక కిటికీ అతనికి బాహ్య ప్రపంచాన్ని చూపే రెండు కళ్ళు. సాయంకాలమే ఆ మేడ దిగి తారురోడ్డు మీద నెమ్మదిగా నాలుగు కిలోమీటర్లు నడిచివస్తాడు.

ఆ భవంతిని ఆనుకొని మరెక్కడా ఏ చెట్లూ లేవు కానీ ఒకే ఒక చెట్టు విచిత్రంగా తన కిటికీ వేపుకి వాలి పెరిగింది. ఆ కిటికీని మించి మరో పది అడుగులు నిటారుగా పైకిపోయింది. సాధారణంగా ఏ జాతి చెట్లయినా కొమ్మలు ,రెమ్మలతో అన్ని వేపులకూ విస్తరించి విలక్షణమైన ఆకృతితో ఆకర్షిస్తాయి. ఇదివరకెన్నడూ ఇటువంటి చెట్టును పరిశీలనగా చూసిన గుర్తులేదు. తీరు తెన్నూ లేకుండా కొమ్మలు పెరిగి ఎడారి ఒంటెలాగ, ఉష్ట్రపక్షిలాగ నిలబడింది. కిటికీని కౌగలించుకొంటున్నంత దగ్గరగా కొమ్మలు వచ్చి ఆ కొమ్మల్లోనే గదిని అమర్చిన భ్రాంతి కలిగిస్తున్నాయి.

ఆ కిటికీకి ఒక అద్దపు తలుపు, దాని వెనుకనే దోమలు రాకుండా సన్నని చిక్కపు తలుపు ఉన్నాయి. వాటి వెనుకనున్న గాఢపు రంగు తెర కాసింత తొలగించి కూర్చుంటే సంకోచం లేకుండా పక్షులు వాలి కనిపిస్తూ ఉంటాయి. మైనగోరలు, పావురాలు, రామచిలుకలే కాకుండా ఎప్పుడైనా లకుముకి పిట్టలు కూడా వచ్చి మాధవయ్యకు ఎంతో ఆనందాన్ని పంచుతూ వుంటాయి. వేకువనే కిలకిలారవంతో మేలుకొల్పుతాయి.

ఉదయం ఎనిమిదిన్నర కాగానే ఉరుకులు, పరుగులుగా స్నానపానాలు ముగించి కొడుకూ, కోడలూ వాళ్ళ ఆఫీసులకు వెళ్ళిపోతారు. అంతకన్నా కాసింత ముందుగానే మనవలు స్కూలు బస్సులో వెళ్ళిపోతారు. వాళ్ళకు అడ్డుతగలకుండా తేనీరు తాగి వార్తా పత్రికలు చదువుతూ కాలక్షేపం చేస్తాడు మాధవయ్య. రావలసిన రైళ్ళు వచ్చిపోయేక ప్లాట్‌ఫారమ్ మీద మిగిలిన చిన్న స్టేషన్ మాస్టరులాగ మధ్యాహ్నం మూడు వరకూ ఒంటరిగా తన పుస్తకాల ప్రపంచంలోనూ, ఆలోచనల వలయంలోనూ విహరిస్తాడు. ఇంటిపనీ, వంటపనీ చేసుకొంటూ కుమానీ పహాడీ ప్రాంతపు దీదీ అన్నపానాదులతో మాధవయ్యను ఒక కంట కనిపెడుతూ వుంటుంది.

ఆ నివాసానికి వచ్చిన కొత్తలో కిటికీని చుట్టిన చెట్టు ఏమంత ఆకర్షణీయంగా లేదు. ఒక నెల తర్వాత ఒక్కొక్కటిగా ఆకులన్నిటినీ నేలరాల్చి దైన్యంగా, విరాగిలా మిగిలింది. రెమ్మల్లో ఆకుపచ్చగా మామిడి పిందెల్లాంటివి కనపడ్డాయి. రెండు రోజుల తర్వాత అవి పిందెలు కావు మొగ్గలు అని చెప్తూ ఎర్రని పెదవులు విచ్చుకొన్నాయి. మరి నాలుగు రోజుల్లో ఆకులే లేని ఆ చెట్టు కాషాయ రంగు పూలతో మెరిసిపడుతూ కళకళలాడింది. ప్రతి పువ్వు ఒక అగ్నిజ్వాలలా అందగించింది. వేకువనే ఆ పూలలో

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

[illegible] రాజేశ్వరరావు

# కొండ అద్దమందు...

కథాపీఠం

**అద్దంలో చూపిన కొండ చిన్నదైనా దగ్గిరౌతుంది. సంప్రదాయంలో లింగభేదం దగ్గిరైనా చిన్నబోతుంది. – వసుంధర**

"అమ్మా! నువ్వు, నాన్న నన్ను అవమానించినట్టు ఇంకెవరూ అవమానించలేదు. వెళ్తున్నాను" – కోపంగా అంటూ చెప్పులేసుకుని వీధి తలుపు తీసుకుని బయటికి వెళ్ళిపోయింది మాధురి.

నిర్ఘాంతపోయింది శ్యామల. వెంటనే తేరుకుని గబుక్కున రోటి దగ్గిరి నించి లేచి చెయ్యి కడుక్కుని గబగబా వీధిలోకి వచ్చి, "మధూ! అమ్మా! మధూ!" అంటూ పిలుస్తూ వేగంగా నాలుగడుగులు వేసింది. కాని, మాధురి వినిపించుకోకుండా తల్లి చూస్తుండగానే వీధి మలుపు తిరిగి కనుమరుగయింది. ఉస్సురని నిట్టూరుస్తూ, నిస్త్రాణగా, మెల్లిగా నడుస్తూ ఇంటి లోపలికి వెళ్ళబోయి, మళ్ళీ ఆగిపోయి, అక్కడే నిలబడి వీధి మలుపు కేసి చూడసాగింది కూతురేవైనా మనసు మార్చుకుని వెనక్కి వస్తుందేమోనని. కాని ఆమె ఆశ ఫలించలేదు. సమయం గడుస్తోంది. కాని కూతురు తిరిగి వచ్చే జాడ కనపించక పోవడంతో, నిరాశగా లోపలికి వచ్చి, వీధి తలుపు వేసి వచ్చి కుర్చీలో కూలబడింది.

ఆమెకి తలంతా మొద్దుబారుతున్నట్టనిపిస్తోంది. ఏం జరుగుతోంది? మాధురికి ఎందుకు కోపం వచ్చింది? తనేం కాని మాట అన్లేదే!

అప్పటి దాకా నవ్వుతూ, హుషారుగా కబుర్లు చెబుతున్న పిల్ల తను ఏం అందని అంతలా కోపగించి వెళ్ళిపోయింది? జరిగిన విషయం గుర్తుచేసుకోవడానికి ప్రయత్నించసాగింది శ్యామల.

అల్లుడు, పొద్దుటే ఫ్రెండ్స్‌తో కలిసి ఏదో సైటు చూడ్డానికి వెళ్ళాడని, సాయంత్రం కాని రాడని చెప్పి, అతడు వెళ్ళగానే ఇక్కడి కొచ్చింది. ఉన్న ఊరే కావడంతో వీలుదొరికినప్పుడల్లా అది ఇలా రావడం మామూలే! ఒక్కోసారి ఇద్దరూ వస్తారు. ఒక్కోసారి అది ఒక్కతే వస్తుంది. దానిక్కావలసినవి అడిగి చేయించుకుని తిని, సరదాగా గడిపి రాత్రికి వాళ్ళింటికి వెళ్ళిపోవడం మామూలే!

ఇవాళా అలాగే వచ్చింది. దాని కిష్టమైన పులిహోర, సేమ్యా, అరిటికాయ ఆవకూర, మామిడికాయ పప్పు చేసపెట్టింది తను. మధ్యాహ్నం పడుకుని లేచాక ఉల్లి పకోడీ చేయమన్నారు వాళ్ళ నాన్న. సరే! ఉల్లిపాయలు, సెనగపిండి తెండని ఆయన్ని బయటికి పంపింది. ఈలోపులో పని అవుతుందని మర్నాటి పొద్దుటి టిఫిన్ కోసం ఇడ్లీ పప్పు రోట్లో రుబ్బుతోంది తను.

**వి.రామలక్ష్మి**

"ఏంటమ్మా? నీకు ఈ చాకిరీ తప్పటం లేదు. మిక్సీ ఇడ్లీలు నాన్నకి నచ్చవు. ఉండు నీకు గ్రైండరు కొంటాను. గ్రైండరులో అయితే ఇడ్లీలు దూదుల్లా వస్తాయి" అంది మాధురి.

"చాల్లేమ్మా! కూతురికి పెట్టడం మానేసి, కూతురి దగ్గిరి నించే తీసుకోమంటావా? ఆడపిల్ల సొమ్ము తింటే నలుగురూ ఛీ! ఛీ! అంటారు" అంది తను.

అంతే! అది వెంటనే చివాల్న లేచి అలా కోపంగా అంటూ వెళ్ళిపోయింది. నేను ఏం కాని మాట అన్నాను? – జరిగిందంతా మక్కీకి మక్కీ గుర్తుచేసుకుంది కాని, కూతురికి ఎందుకు అంత కోపం వచ్చిందో మాత్రం శ్యామలకి అర్థం కావటం లేదు. ఇంతలో కాలింగ్ బెల్ మోగింది. 'ఆయనొచ్చినట్టున్నారు. మధు ఏది అని అడిగితే ఏం చెప్పను?' అని ఆందోళన పడుతూ తలుపు తీయడానికి లేచింది.

❖ ❖ ❖

బయట చెప్పులు విడిచి ఇంట్లోకి వస్తూనే, "అమ్మా! మధు వచ్చిందా?" అని తల్లిని అడిగాడు రవి.

ఆవిడ వినిపించుకోలేదు.

"అమ్మా! నిన్నే! అబ్బ! ఆ టి.వి. తగ్గించి ఇలా వినిపించుకో!" కొంచెం గట్టిగా అన్నాడు, సోఫా పక్కనున్న కుర్చీలో కూర్చుంటూ.

ఈసారి సావిత్రి కొడుకు వైపు తిరిగి, "వచ్చావా! ఏవిటి?" అంది.

"మధు వచ్చిందా, అని అడుగుతు న్నాను"

"ఆ! రానూ వచ్చింది. తలనెప్పి అని పడుకోనూ పడుకుంది" అంది ఆవిడ మొహం అదోలా పెట్టి.

"అబ్బ! ఏదీ సరిగా చెప్పవు కదా?" అని తల్లిని విసుక్కుంటూ బెడ్‌రూంలో కెళ్ళాడు.

భర్త రావడం తల్లి కొడుకుల మాటలు – అన్నీ వినపడుతూనే ఉన్నాయి మాధురికి. అయినా లేవ బుద్ధి కాలేదు ఆమెకి.

రవి వచ్చి పక్కన కూర్చుని ఆమె నుదుటి మీద చెయ్యి వేసి, "మధూ! ఒంట్లో బాగోలేదా?" అని మృదువుగా అడిగాడు.


అతని చేతిని తన చేతుల్లోకి తీసుకుని ముద్దు పెట్టుకుంది.

"ఈ చేతిని పట్టుకున్నాకే నాకు జీవితం ఎంత అందంగా, హాయిగా గడపవచ్చో తెలిసింది" అంది మాధురి.

'ఏమిటీ! అమ్మాయిగారు కవిత్వం చెబుతున్నారు?" అన్నాడు.

"తలనెప్పి అన్నావుటా?" అన్నాడు మళ్ళీ.

"అవును రవీ! ఆలోచించి ఆలోచించి నాకు మతిపోతోంది. ఉడుకుమోత్తనం వస్తోంది"



ఆమె మాట్లో బాధను గుర్తించి, "మధూ! అత్తయ్యగారు వాళ్ళ గురించేనా?" అడిగాడు రవి.

"అవును. వాళ్ళ గురించే"

"అది ఒక్కసారితో తీరిపోయే సమస్య కాదు. మెల్లి మెల్లిగా వాళ్ళకి అర్థం అయ్యేలా చెప్పగలగాలి మనం. అంతేకాని వాళ్ళ మీద కోపం తెచ్చుకో కూడదు" – ఫేను గాలికి ఎగురుతూ ఆమె నుదుటి మీద పడుతున్న జుట్టుని వెనక్కి తోస్తూ లాలనగా అన్నాడు.

"అవుననుకో" అంది మాధురి

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

## ఆకాశవాణి - హైదరాబాదు కేంద్రం - వార్తలు చదువుతున్నది




# ఓ. వెంకట్రామయ్య

# డి.వి. రచనలు

**పు**స్తక రూపంలో వచ్చినవి :

*స్వతంత్ర రచనలు :*

1. *'పువ్వుల మేడ'* – రేడియో సీరియల్ నాటకానికి నవలీకరణ – 'దేశీ బుక్ డిస్ట్రిబ్యూటర్స్ – 1972
2. *'డి.వెంకట్రామయ్య కథలు'* – దేశీ బుక్ డిస్ట్రిబ్యూటర్స్ – 1974
3. *'ఉదయరాగం'* – నవల – 'ఆంధ్రప్రభ' – సీరియల్ – 'దేశీ బుక్ డిస్ట్రిబ్యూటర్స్ – 1974
4. *'డి.వెంకట్రామయ్య కథలు'* – వేదగిరి కమ్యూనికేషన్స్ – 1997

*అనువాద రచనలు :*

1. *'సీతారామ్'* – నవల – బంకించంద్ర ఛటర్జీ – జయంతి పబ్లికేషన్స్ – 1966
2. *'బాహ్యాంతరాలు'* – వివిధ భాషల కథలు – ఛాయా పబ్లికేషన్స్ – 1967
3. *'మట్టి గాజులు'* – నవల – గుల్షన్ నందా – ఛాయా పబ్లికేషన్స్ – 1967
4. *'నేను'* – నవల – హరినారాయణ్ ఆప్టే (మరాఠీ) – నేషనల్ బుక్ ట్రస్ట్ – 1973

ఇవికాక వివిధ పత్రికల్లో ప్రచురితమై పుస్తక రూపంలో రానివి సుమారు పాతిక కథలు; అదే సంఖ్యలో వ్యాసాలు, (సాహిత్యం – సినిమా); సమీక్షలు; సుమారు ఇరవై పుస్తకాలకి రాసిన (వీటిలో అయిదారు పుస్తకాలు స్వయంగా ఎడిట్ చేసినవి).

పీఠికలు; 'ఈనాడు' ఆదివారం మేగజైన్‌లో 'చిత్రలేఖ' అన్న కలం పేరుతో రాసిన *'సినీ మాయాబజార్'* కాలమ్;

'ప్రజాతంత్ర' (ఇప్పటి 'ప్రజాతంత్ర' కాదు) వారపత్రికలో *'వెంకట్రామాయణం'* (1977) పేరుతో రాసిన కాలమ్;

రేడియో కోసం రాసిన రెండు వందలకిపైగా నాటికలు; రూపకాలు; ప్రసంగ వ్యాసాలూ వగైరా వున్నాయి. (రేడియో రచనల్లో అయిదారు మినహా మిగతావన్నీ అలభ్యం.)

***సినిమా*** : సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో 'నవతా పిక్చర్స్' కృష్ణంరాజు నిర్మించిన (1978) 'పంతులమ్మ' సినిమాకి డి.వి. మాటలు రాశారు.

(***అనిర్మితం*** : వాసిరెడ్డి సీతాదేవి నవల 'మట్టి మనిషి'కి సుప్రసిద్ధ నిర్మాత దుక్కిపాటి మధుసూదనరావుగారు (అన్నపూర్ణా పిక్చర్స్) డి.వి.చేత సినిమా స్క్రిప్ట్ రాయించారుగాని, సినిమా తియ్యలేదు).

# కలత మబ్బులూ, కన్నీటి చారికలూ 'డి.వి' కథలు

"ఒరే బుద్ధి గడ్డి తిని నిన్ను కథల్రాయమన్నాం. నువ్వింక కథల్రాయకు. నువ్వు కథ ల్రాయలేవు" అని సుబ్బారావు, ఆంజనేయులనే ఇద్దరు స్నేహితులు తమ మిత్రుడైన ఓ కథకుడ్ని చీవాట్లు పెట్టారు. ఈ పోటు భరించలేని ఆ మిత్రకథకుడు అనుకున్నాడు తనలో తాను : "పనిమనిషి గురించీ, రిక్షావాడి గురించీ, గుమస్తాగాడి గురించీ కథలు రాయమంటారేవిటి వీళ్ళు?" ఇంతకూ కథ లక్ష్యం గురించీ, కథకూ జనానికి ఉన్న సంబంధం గురించీ, కథకు సమాజానికి ఉన్న అనుబంధం గురించీ – నిర్వచనానికి మించిన ఆశయాన్ని సుబ్బారావు పాత్ర ద్వారా వినవచ్చిన కథ 'కథల్రాయకు!' జీవితం విలువ తెలిసిన వాళ్ళూ, జీవిత ప్రయోజనం తెలిసిన వాళ్ళూ ఇతివృత్తాన్ని బతుకు నుంచి మాత్రమే చేదుకోవాలంటూ 'సుబ్బారావు' ఇలా పాఠం చెప్పాడు :

"నువ్వు చూసిన మనిషి జీవితంలో, రంగనాథం సంసారంలో, నువ్వు విన్న రిక్షావాడి గోడులో గొప్ప కథలున్నాయి. నిజమైన కథలూ, జీవమున్న కథలూ బ్రతుకులోంచి పుడతాయ్. అంతేగాని మల్లెపూలలోంచి, వెన్నెల్లోంచి, మీ ఆవిడ కళ్ళల్లోంచి పుట్టవు. ఇవ్వాళ కావలసింది అమర ప్రేమలూ, ప్రేమించినదాన్ని చివర్లో 'చెల్లీ' అని పిల్చేసి బావురుమని ఏడ్చే త్యాగాలూ కాదు. దేశంలో ఇవాళ్టి పరిస్థితుల్ని చూడు. కాస్త ఆలోచించు. నీ బ్రతుకు గురించే కాదు, నీ చుట్టూ ఉన్నవాళ్ళ బ్రతుకుల్ని కూడా పరిశీలించి చూడు. నువ్వు చూసింది రాయి – మసిపూసి మారేడుకాయ అనకు. నీకు తెలియంది రాయకు. మంచి కథ రాయాలంటే కథ రాయాలన్న దురద ఒక్కటే చాలదు. ఏ కథ రాయాలన్నది కూడా తెలుసుకోవాలి. నీకది తెలియదు. తెలీనప్పుడు రాయడం అనవసరం" అన్నాడు మిత్రకథకుడితో!

రచయిత దృష్టి ఆర్థిక పరిస్థితుల లోతుపాతుల్ని ఆశ్రయిస్తే కథావస్తువు కమ్మెచ్చులాగినట్టు బొమ్మకట్టి కూర్చుంటుంది. ఆర్థికమంత్రి చిదంబరం లెక్క ప్రకారం దేశంలో 35 కోట్లకు పైగానే జనాభా కటిక దారిద్ర్యంలో నివసిస్తున్నారు. ఆ పరిస్థితుల్లో వస్తువు కోసం రచయిత ఎవరినీ దేబిరించాల్సిన అవసరం లేదు. ప్రత్యక్ష జీవితానికి ప్రేక్షకులుండరు, కళ్ళకు కనబడుతున్న జీవితాల్ని చిత్రించడానికి కలాలకు వేరే సాక్ష్యాలు ఉండవు! కనుకనే సామాజిక స్పృహ ఉన్న రచయితలు, కథా రచయితలు తమ ఆకలి, కనీసావసరాలు తీరినా ముష్టివాళ్ళను, మురికిపేటలను సందర్శించి నప్పుడయినా – నిజమైన ఆకలంటే ఏమిటో తెలుస్తుంది. దరిద్రమంటే ఏమిటో అర్థమవుతుంది. ఆ 'జ్ఞానోదయం' అయిన కథారచయిత ఇలా ప్రకటించాడు:

"ఆ రాత్రి నాకు అన్నం సయించలేదు. నిద్ర పట్టలేదు. కన్ను మూస్తే ఆకలి కేకలు, ఆర్తనాదాలూ వినబడుతున్నాయి. కన్ను తెరిస్తే సముద్రాలు కనబడుతున్నాయి. కలం పట్టుకుంటే చెయ్యి గడగడ వణకుతోంది. తెల్లటి కాగితం నల్లగా మారి నన్ను వెక్కిరిస్తోంది... ఇంకేమి రాయను? ఎయిర్ కండిషన్డ్ గదుల గురించీ, ఫోమ్ పరుపుల గురించీ, కలలో కనబడ్డ అందగత్తె గురించీ, వెన్నెల వేడి గురించీ, మల్లెల పరిమళం గురించీ ఇంకెలా రాయను?"

ఇంతకూ ఈ మాటన్నది ఎవరో కాదు – కడచిన ముప్ఫై యేళ్ళుగా తెలుగు కథాసాహిత్యంలో తలమునకలైన తన తనాన్ని ముద్రవేసుకొని, రేడియో నాటికల్లో, రూపక రచనల్లో ప్రయోగ వైచిత్రిని, ప్రక్రియా వైవిధ్యాన్ని చూపిన సుప్రసిద్ధ కథకుడు డి. వెంకట్రామయ్య. అయితే ఒక పాత్ర ద్వారా తన లక్ష్యాన్ని ఇలా ముద్రించుకున్న వెంకట్రామయ్య ఇప్పటికీ కథల్రాయడం మానుకోలేదు. రాసిన కథల్ని పాఠకులు చదవడమూ మానుకోలేదు! మూసిల్ "The Man without Qualities" అని రాశాడు. కాని మన వెంకట్రామయ్య క్వాలిటీ రచయిత. వస్తు నిర్దేశంతో కథనంలో, శిల్పంలో, సంభాషణలో, వాక్యవిన్యాసంలో, ప్రతి పద

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

ఎ.బి.కె. ప్రసాద్

# రాయని రచయిత - డి. వెంకట్రామయ్య

**భండారు శ్రీనివాసరావు**

'డి వెంకట్రామయ్య కథల'పై నేను మరింతగా యిష్టం పెంచుకుంటున్న రోజుల్లోనే ఆయన రాయడం బాగా తగ్గించారు. తగ్గించారు అనడం కంటే రాయడం మానేశారు అంటే బాగుంటుందేమో!

వస్తున్న కథల్లో రాశి పెరిగి వాసి తగ్గి – ఆ బాపతు వాటిని 'చదవడం మానేస్తే పోలా' అని అనేకమంది చదువరులు అనుకుంటునట్టే, 'కాగితంపై కలం పెట్టగలిగిన వాళ్ళందరూ' కథలు రాయడం మొదలుపెట్టేసరికి 'రాయడం మానేస్తే పోలా' అనిపించి రచనా వ్యాసంగానికి ఆయన దూరమయ్యారేమోనని నా అనుమానం. రచయితగా నాకు తెలిసిన వెంకట్రామయ్యగారు నాకు వృత్తిపరంగా తెలిసివచ్చే నాటికే 'కలం సన్యాసం' స్వీకరించినట్టున్నారు. అడిగినవారికోసం అడపా దడపా రాయడం తప్పిస్తే – అప్పటి నుంచీ కథా రచయితగా ఆయన రాసిందీ, రాస్తున్నదీ ఏమీ లేదనే చెప్పాలి. 1975 నవంబర్లో అనుకుంటాను – తొలిసారి వెంకట్రామయ్యగారిని హైదరాబాద్ ఆకాశవాణి వార్తా విభాగంలో సహోద్యోగిగా కలుసుకున్నాను. ప్రాచుర్యం పొందిన రచయితతో ఏ అభిమానికయినా సాన్నిహిత్యం ఉండ వచ్చుకానీ పాతికేళ్ళకు పైగా ఒకే కార్యాలయంలో కలిసి పని చేయడం అరుదు. వృత్తిరీత్యా కలసి పనిచేస్తున్నప్పటికీ ప్రవృత్తి రీత్యా ఆయనకూ, నాకూ నడుమ శతసహస్ర వైరుధ్యాలు.

ఆయనకు నిశ్శబ్దం యిష్టం. వార్తలు ఎంపిక చేసేటప్పుడూ, వాటిని అనువాదం చేసేటప్పుడూ పనిచేసే వాతావరణం ప్రశాంతంగా వుండాలని కోరుకొనేవారు. ఇందుకు నేను పూర్తిగా విరుద్ధం. నలుగురితో బాతాఖానీ వేస్తూ, గలగలా నవ్వుతూ, నవ్విస్తూ పనిచేస్తూ పోవడం నా పద్ధతి.

టేబుల్‌పై కాగితాలన్నీ ఒక పద్ధతి ప్రకారం సర్దిపెట్టుకోవడం ఆయన కలవాటు. చెత్తబుట్టకూ, రాతబల్లకూ తేడా తెలియనంతగా – నానా చెత్త మధ్య కూర్చునీ చెత్త రాతలు రాస్తూ వుండడం నా ప్రత్యేకత.

ఆ రోజుల్లో ఎవరయినా వార్త పట్టుకువస్తే అది ఆయన చేతుల్లో పడితే ఇంతే సంగతులు. రేడియో మార్గదర్శిక సూత్రాలనూ, ఆనాటి బులెటిన్ ప్రాధాన్యతలనూ అప్పటికప్పుడు బేరీజు వేసుకుని 'ఈ వార్త యివ్వడం కుదరదు'ని మొహమ్మీదే చెప్పేసేవారు. అంత నిష్ఠూరంగా అలా చెప్పకపోతే ఏం అనిపించేది కానీ ఆయన మాత్రం లేనిపోని భేషజాలు తనకు సరిపడవన్న తరహానే ప్రదర్శించేవారు. స్నేహితులనో – పరిచయస్తులనో మొహమాటపడి వ్యవహరించడం ఆయనకు చేతకాని పని. ఇలాంటి విషయాల్లో ఆయనకూ నాకూ మధ్య కొన్నిసార్లు అభిప్రాయ బేధాలు బయటపడేవి. బయట తిరిగే విలేఖరులకు కొన్ని కొన్ని ఆబ్లిగేషన్స్ ఉండడానికి అవకాశం ఉండొచ్చన్న అభిప్రాయంతో ఆయన ఏకీభవించేవారు కాదు. దానితో, వార్త ఎందుకు యివ్వలేకపోయామో అన్నది సంజాయిషి ఇచ్చుకోవడం తప్ప ఏమీ చేయలేని పరిస్థితి మాది.

పనిపట్ల ఆయన చూపే నిజాయితీ, నిబద్ధతా అందర్నీ కట్టిపడేసేవి. బులెటిన్ ఆయన తయారు చేసారంటే దానిపై ఆయన ముద్ర స్పష్టంగా వుండేది. అందులో యితరుల జోక్యాన్ని ఆయన అనుమతించేవారు కాదు. ప్రజాసంబంధాలకు పెద్దపీట వేసే మా బోంట్లకు ఆయన ఈ మొండి వైఖరి కొండొకొచో కొన్ని చిక్కులు తెచ్చి పెట్టేది. అయినా ఆయన ధోరణి ఆయనదే! సిద్ధాంతాలూ, సూత్రాలూ వల్లించే వాళ్ళల్లో – వాటికి కట్టుబడి వ్యవహరించేవాళ్ళని చాలా తక్కువ మందిని చూస్తాం. వెంకట్రామయ్యగారు దీనికి పెద్ద మినహాయింపు.

ఆకాశవాణి ప్రాంతీయ వార్తా విభాగంలో చేరిన చాలాకాలం తర్వాత నాకు ఆయన కథలు రాయడం పూర్తిగా తగ్గించిన సంగతి తెలిసింది. పత్రికల్లో – మీడియాలో పనిచేసే 'రచయితల'కు సొంత రచనలు చేసే తీరిక తక్కువన్న అభిప్రాయం ఒకటి ఉంది. నిజమేనేమో! 'పని రాక్షసుడి'గా పేరు బడ్డ వెంకట్రామయ్యగారు విధి నిర్వహణకు మాత్రమే ప్రాధాన్యం యిచ్చే వెంకట్రామయ్య గారు ఉద్యోగిగా తన కర్తవ్యాన్ని వొదిలిపెట్టి 'వెంకట్రామయ్య'గా కథలు రాసుకోగలరని అనుకోవడం భ్రమ. అందుకే ఆయన 'రాయని రచయిత'గా మిగిలి పోయారు.

ఆయన మిత్రుల్లో



ఆకాశవాణి – హైదరాబాదు కేంద్రం – *1975*

*శ్రీమతి పండా శమంతకమణి నిర్వహణలో రంగనాయకమ్మగారి "స్వీట్‌హోమ్" ధారావాహిక నాటకంలో ప్రధాన పాత్ర 'బుచ్చిబాబు' పోషించిన శ్రీ డి. వెంకట్రామయ్యతో సహ నటీనటులు.*

*కూర్చున్నవారు (ఎడమ నుంచి కుడికి) : శ్రీమతి ఇందిరాదేవి, శ్రీమతి ఆకెళ్ల సీతాదేవి, శ్రీమతి జ్యోత్స్న, మాస్టర్ సుధాకర్(జ్యోత్స్నగారి కుమారుడు), శ్రీమతి శమంతకమణి, శ్రీమతి ఇందిరా బెనర్జీ : : నిలుచున్నవారు (ఎడమ నుంచి కుడికి) : శ్రీ ఇలియాస్ అహ్మద్, శ్రీ సుధామ, శ్రీ డి. వెంకట్రామయ్య, శ్రీ ఉమాపతి బాలాంజనేయశర్మ*

చాలామంది మాదిరిగానే నాకూ ఇది ఏమాత్రం నచ్చలేదు. ఆయనతో పెంచుకున్న చనువునీ, సాన్నిహిత్యాన్నీ, స్నేహాన్నీ ఉపయోగించుకుని – వీలు దొరికినప్పుడల్లా కథలు రాయమని పోరేవాడిని. అలా వెంట పడగా పడగా బద్ధకం వొదిల్చుకుని చివరికి ఒక కథ రాసారు. దాన్ని గురించి స్నేహితులతో చెబుతూ –'శ్రీనివాసరావు పుణ్యమే' అని – పాపపుణ్యాల పైనా, దేవుళ్ళూ దెయ్యాలపైనా ఏమాత్రం నమ్మకం లేని వెంకట్రామయ్యగారన్నట్టు గుర్తు.

అతికొద్ది 'మంచి' కథలు రాసిన రచయితగా 'డి వెంకట్రామయ్య' అసంఖ్యాక చదువరులకు పరిచయం. కానీ ఆయన పేరు పెట్టుకోకుండానో, 'గళం' పేరుతోనో – రేడియోకి అసంఖ్యాకంగా రచనలు చేసిన సంగతి అందులో పనిచేస్తున్నవారికే తెలియదు. పేరు మీద వ్యామోహం పెంచుకోక పోవడం వల్లనే ఆయనకు రావాల్సిన పేరు ప్రఖ్యాతులు రాలేదని అనుకునేవారు కూడా వున్నారు. రాసినవి 'కొద్దే' అయినప్పటికీ, పుస్తక ప్రియులను 'పెద్దగా' ఆకట్టుకున్నవే ఆయన ఖాతాలో చేరాయి. అందుకే 'ఎన్ని' రాసారన్నది కాకుండా, 'ఏమి' రాసారన్నదానికి విలువ కట్టి పురస్కారాలు ఇస్తారనే మంచి పేరున్న 'రాచకొండ రచనా పురస్కారం' ఎంపిక కమిటీ ఈ ఏడాది పురస్కారాన్ని డి. వెంకట్రామయ్యగారికి ప్రకటించడం ముదావహం. పురస్కారానికి వున్న విలువ పురస్కార గ్రహీతను బట్టి మరింత పెరుగుతుంది అనడానికి ఇదో మంచి ఉదాహరణ. అలాగే, రావిశాస్త్రిగారికి వీరాభిమానిగా చెప్పుకోవడానికీ, ఒప్పుకోవడానికీ సంకోచించని వెంకట్రామయ్యగారికి ఇదో కలికితురాయి. మరెన్నో మంచి రచనలు చేయడానికి ఈ పురస్కారం ఆయనకి తగిన ప్రోత్సాహ

(మిగతా భాగం పత్రికలో చదవండి)

# 'విలువలకు కట్టుబడిన వ్యక్తి'
# 'డి. వెంకట్రామయ్య'




'వెంకట్రామయ్యవంటి వారు ఈనాడు ఉన్నారా!' అని నాలో నేను ఎప్పుడూ అనుకుంటుంటాను. అలాంటి నిక్కచ్చి అయిన వ్యక్తి ఉండడం సాధ్యమా! అని కూడా ప్రశ్నించుకుంటుంటాను. రచయితగా, వ్యక్తిగా కూడా కొన్ని సిద్ధాంతాలకు నిబద్ధుడై వాటిని అక్షరాలా పాటిస్తూ వస్తున్న విశిష్ట వ్యక్తిత్వ సంపన్నుడు ఆయన. డి.వి. చేసిన కృషిని గురించి చెప్పాలంటే చాలా వుంది.

ఆయన గొప్ప రేడియో వ్యాఖ్యాత. న్యూస్‌రీడర్, ఎడిటర్, అనువాదకుడు, సృజనాత్మక రచయిత, విమర్శకుడు అన్నిటికీ మించి మానవతామూర్తి. ఈ హోదాల్లో ఆయన చేసిన పనులు చాలా వున్నాయి. రేడియోలో ఆయన చేరినప్పుడు గొప్ప గొప్ప రచయితలు, కళాకారులున్నారు. వారితో సాన్నిహిత్యం, సాంగత్యంతో ఏది చేసినా ఉన్నత ప్రమాణాలతో కూడినదిగా చేయడం అలవడింది. తొలిరోజుల్లో గొప్ప శ్రవ్యనాటికలకు రచన చేయడం, రూపొందించడం, ప్రసారం చేయడం లాంటి కార్య క్రమాలను వెంకట్రామయ్య చేశారు. రికార్డింగు ప్రక్రియ లేనిరోజుల్లో, కళాకారులు, స్టూడియోలో నిలబడి ఎవరి పాత్రల్లో వారు జీవిస్తూ సంభాషణలు పలుకుతూ రేడియోల ముందు కూర్చున్న శ్రోతలు రసానుభూతిని పొందేలా లైవ్ నాటకాలు ప్రసారమవుతున్న రోజుల్లో కూడా డి.వి. వున్నారు. కార్మికుల కార్యక్రమంలో ముచ్చట్లు పెట్టుకుని లోకాభిరామయణానికి హాస్యాన్ని జోడించి వారం వారం శ్రోతల ముందుకు వచ్చే కార్యక్రమంలో వెంక ట్రామయ్య 'రాంబాబు'గా పాల్గొనే వారు. తర్వాత ఆకాశవాణి ప్రాంతీయ వార్తా విభాగంలో అడుగు పెట్టారు.

మూడు దశాబ్దాలు న్యూస్ రీడర్‌గా తనదైన విలక్షణ స్వరంతో, పఠనా విన్యాస ప్రతిభతో రాణించారు. న్యూస్ రీడర్ పనికే పరిమితం కాలేదు. శ్రవ్యమాధ్య మమైన రేడియో ప్రయోజనాలను, పరిమితులను దృష్టిలో వుంచుకొని కథల్ని ఎడిట్ చేయడం, అనువదించడం – చదవడం ఏకకాలంలో అనేక బాధ్యతల్ని నిర్వహించేవారు. ఆకాశవాణిలో ఆయన వున్నారంటే అక్కడి అధికారులకు నిశ్చింత. బాధ్యతగా అన్నీ తానే చూసుకొనేవారు. రేడియోకి ఇంత సేవ చేసిన వెంకట్రామయ్యకు రేడియో ప్రతిఫలం ఏమిచ్చింది? ఎదుగూ బొదుగూలేని నిస్పృహతో కూడిన ఉద్యోగిక జీవితం. పదవీ విరమణ వరకూ న్యూస్ రీడర్.

అక్కడ న్యూస్ రీడర్‌గా, అనధికారికమైన న్యూస్ ఎడిటర్‌గా, అనువాదకునిగానేగాక డి.వి. చేసిన మరొకపని క్యాజువల్

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

డా॥ జె. చెన్నయ్య


# 'కథను ఓ కొత్త కెరటం'లా తాకిన డి.వి.

రామాయణ, భాగవతాలను నిత్యపారాయణ చేస్తుంటామని చెప్పేవారు కోకొల్లలు. అయితే "కన్యాశుల్కం", "మహాప్రస్థానం", "అమృతం కురిసిన రాత్రి" నా 'నిత్యపారాయణ గ్రంథాలు' అని చెప్పే డి. వెంకట్రామయ్య లాంటివారు అరుదు.

చిత్రం ఏమంటే ఓ కథకుడు ప్రేమించి, ఆరాధించే ఈ మూడు గ్రంథాలూ కథేతర ప్రక్రియలకు సంబంధించినవి కావటం. అవిచ్చే నిత్యస్ఫూర్తి అతని కథామేథను పదునెక్కించేవి కావటం.

కృష్ణాజిల్లా దొండపాడులో 20 ఆగస్టు 1941లో జన్మించి, గుడివాడలో బి.యెస్సీ చదివి, కొద్ది నెలలు సైన్సు మాస్టారుగా, ఆ మీదట ఆకాశవాణిలో ఎనౌన్సర్‌గా, న్యూస్ రీడర్‌గా పనిచేసి సీనియర్ న్యూస్ రీడర్‌గా మొన్న ఫిబ్రవరిలో పదవీ విరమణ చేసిన డి. వెంకట్రామయ్య అతిమంచి కథకుడిగా కథాభిమానుల గుర్తింపు పొందాడు.

ఆకాశవాణిలో ఇతర ఉద్యోగులందరూ ఏదో కళారంగంలో నిష్ణాతులై, శ్రోతల అభిమానాన్ని పొందే అవకాశం ఉన్నవారు. కాని, న్యూస్ రీడర్లు స్వీయ సృజనాత్మకతను చూపెట్టగలిగే అవకాశం తక్కువగా ఉన్నవారు. అయినా, వార్తలను తమ సృజనాత్మక శక్తితో ఉచితరీతిని రాసుకొని, చదివి శ్రోతల్ని దశాబ్దాలపాటు రంజింపజేయడం ఏ కొద్దిమందికో మాత్రమే చెల్లింది. అఖిల భారతస్థాయిలో ఒక పన్యాల రంగనాథరావు, రాష్ట్రస్థాయిలో ఒక డి. వెంకట్రామయ్య మాత్రమే "స్టార్‌న్యూస్ రీడర్స్"గా శ్రోతల హృదయాలలో చెరగని ముద్ర వేశారు. వెంకట్రామయ్యకు కలిగిన మరో అవకాశం కొన్ని వందల నాటకాలు రాసి, ప్రొడ్యూస్ చేసి శ్రోతల్ని అలరించడం, కార్మికుల కార్యక్రమంలో చిన్నక్క, ఏకాంబరం, రాంబాబు పాత్రలు సృష్టించి రెండు దశాబ్దాలకు పైగా శ్రోతల్ని ఆకట్టుకోవడమే కాకుండా "రేడియో రాంబాబు" అనే మారుపేరు సంపాదించుకోవడం గొప్పే మరి! నవలల్ని రేడియో నాటకాలుగా మార్చడం కొత్త కాదు. అయితే తాను రాసిన "పువ్వుల మేడ"రేడియో నాటిక అశేషాంధ్ర శ్రోతల మన్ననలను పొందడంతో దాన్ని నవలగా రాసి ప్రచురించడం ఒక అపురూప ప్రయోగమే!





కేవలం రేడియో కార్యక్రమాల ద్వారా లబ్ధప్రతిష్ఠులైన ప్రముఖుల్ని ఫాన్స్‌గా పొందడం వెంకట్రామయ్యలోని కళాకారుడికి నీరాజనం. అందుకు సంబంధించి ఓ చిన్న వివరణగా – సుప్రసిద్ధ రచయిత, చిత్ర నిర్మాత చక్రపాణిగారు డి.వి. రేడియో కార్యక్రమాలను శ్రద్ధగా వింటూ చాలా మెచ్చుకునేవారుట. అప్పుడు హిందీ "చందమామ"లో పనిచేసే దండమూడి మహీధర్‌గారిని "ఎవరీ కుర్రాడు – బాగా చేస్తున్నాడు" అంటూ వాకబు చేశారట. ఓసారి ఆయన హైదరాబాద్ వచ్చినప్పుడు డి.వి.కి కబురు చేసి పిలిపించుకున్నారట – పబ్లిక్ గార్డెన్స్ దగ్గిరున్న వారి ఇంటికి. చాలా కబుర్లు చెప్పుకున్నారట. 'యువ'కి కథలు రాయమన్నారటగానీ, యథాప్రకారం డి.వి. రాయలేదట. ఆమీదట చక్రపాణిగారు హైదరాబాద్ వచ్చినప్పుడల్లా పిలిపించుకొని కబుర్లు చెప్పుకునేవారుట. సినిమా కబుర్లు మాట్లాడేవారట. 'గుండమ్మ కథ' సినిమా ప్రొడక్షన్ డిటైల్స్ చర్చించేవారట. ఇలా పరిచయమైన రెండేళ్ళకే చక్రపాణిగారు పరమపదించడం జరిగింది. ఆ తర్వాత ఎప్పుడో మహీధరగారు డి.వి.తో అన్నారు – *"చక్రపాణిగారికి మీతో ఓ సినిమాకి రచన చేయించాలని ఉండేది. అంతగా మీ రచనలంటే ఆయన కిష్టం"* – అని.

మరో చిన్న సంఘటన. ఆ రోజుల్లో టి.వి., వీడియో లేకపోవడంతో మద్రాసులో అందరూ రేడియో బాగా వినేవాళ్ళట. కార్మికుల కార్యక్రమంలో 'రాంబాబు' అభిమాని అయిన సినీనటి జమున తన అభిమానం తెలియజేస్తూ ఉత్తరం రాసిందట – 20 ఏళ్ళ క్రితం. ఆ ఉత్తరం ఇప్పటికి డి.వి. దగ్గర జాగ్రత్తగా భద్రంగా ఉందట. అదీ సంగతి!

ఇక కథకుడు డి. వెంకట్రామయ్యను చూద్దాం.

1971లో రాసిన 'మనుషుల్ని తినేవాళ్ళు' అన్న కథకి 'ఆంధ్రజ్యోతి సచిత్రవార పత్రిక'లో బహుమతి వచ్చి ఆయనకు చాలా

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*


ఉదయరాగం
డి. వెంకట్రామయ్య

# రచనలోనే కాదు రచయితలోనూ నిబద్ధత వుండేవి

అతను కవి కాదు. కానీ – కవిత్వమంటే ప్రాణం.

అతను కథకుడు. కథాప్రాభవానికి ఉద్యమ స్ఫూర్తి నిచ్చిన వాడు.

అతని శైలి సరళం. కథనం, ఆహ్లాదం. కథావస్తువులు గుండె తలుపుల్ని తట్టి లేపేవి. వెరశి మంచి కథకుడు. అతను విప్లవ కారుడు కాదు. కానీ – సామాజిక విప్లవం పట్ల మక్కువ ఎక్కువ.

అతను మృదుభాషి, స్నేహశీలి.

అతను డి. వెంకట్రామయ్య!

'ఆకాశవాణి'లో ఎనిమిదేళ్ళు ఎనౌన్సర్‌గానూ, ఆ తరువాత పాతికేళ్ళు న్యూస్ రీడర్‌గానూ పనిచేసి మూణ్ణెల్ల క్రితం సీనియర్ న్యూస్ రీడర్‌గా పదవీ విరమణ చేశాడు.

ముప్ఫై మూడేళ్ళ ఉద్యోగ కాలంలో రెండు వందల నాటకాలు వ్రాసి, ప్రొడ్యూస్ చేసి, నటించి ఆకాశవాణి శ్రోతలకు అభిమాన పాత్రుడయ్యాడు. కార్మికుల కార్యక్రమం కోసం రూపుదిద్దిన చిన్నక్క, రాంబాబు, ఏకాంబరం పాత్రలు ఈనాటికీ శ్రోతలను అలరిస్తూనే వున్నాయి. 'రేడియో రాంబాబు' అనే మారుపేరు సంపాదించుకున్నాడు. రేడియోకి రాసిన 'పువ్వుల మేడ' నాటకం సీరియల్‌గా రాసి, ప్రసారం చేయగా అనూహ్యమైన విజయాన్ని పొందింది. దాన్ని ఆ మీదట నవలగా రాయడం ఓ కొత్త ప్రయోగమే! 'ఉదయరాగం' అనే నవల ఓ ప్రముఖ వారపత్రికలో బహుమతిపొంది, సీరియల్‌గా వచ్చి సక్సెస్ అయింది. సుమారు వంద కథలు ప్రచురించడం – వాటిలో చాలావరకు ప్రత్యేక సంచికల్లో ప్రచురించబడటం విశేషమే! కొన్ని కథలు బహుమతులూ పొందాయి. 'పంతులమ్మ' సినిమా రచయిత కూడా!

కథలు రాయడం వ్యక్తిగతం. మంచి కథలు రావాలని తాపత్రయపడడం, అవి కొంతలో కొంతైనా సమాజానికి, సమాజంలోని వ్యక్తులకూ ఉపయుక్తంగా, మార్గదర్శకంగా వుండాలని తపన పడడం సామాజికం.

చలం అంటే వున్న వీరాభిమానంతో 'మ్యూజింగ్స్', 'ప్రేమ లేఖలు' సమగ్ర సంకలనాలుగా వెలువరింపజేశాడు. ఆ పుస్తకాల్ని స్వయంగా రమణాశ్రమం వెళ్ళి చలంగారికి అందజేయాలన్న వెంకట్రామయ్య కోరిక నెరవేరలేదు.

సమాజంలో జరుగుతున్న దురన్యాయాల పట్ల అసహనం. అందుకు కారణభూతులైన బ్యూరోక్రాట్స్ పట్ల చిరాకు. అణచివేయ బడుతున్న సాటి మనుషుల మీద అవాజ్యానురాగం. అంతులేని మానసిక మథనం. వీటన్నింటినుంచే అతని కథలు రూపుదిద్దుకున్నాయి. అందుకే వాటిలో జీవం వుంటుంది. నిప్పులాంటి నిజముంటుంది. అంతులేని అసహనం వుంటుంది. మనసును స్పందింపజేసే గుణముంటుంది. వెంటాడి వేటాడే అగ్నిశిఖ లుంటాయి. అన్నింటినీ మించి మానవత్వముంటుంది. అందుకే డి.వెంకట్రామయ్య కథల్ని చాలా చాలామంది మర్చిపోలేదు. మర్చిపోలేరు. అయితే ఇటీవలి కాలంలో తరచుగా ఎందుకు రాయడం లేదని అడిగితే 'నేనెందుకు రాయడం లేదు?' అని ఓ వ్యాసాన్ని రాసి ఊరుకోలేదు. మళ్ళీ కథల్రాసేడు. ఇంకా ఇంకా రాస్తాడనే ఆశిద్దాం.

అనేక విషయాల్లో అతని అభిప్రాయాలు సూటిగా, వాడిగా, చేదుగా వుంటాయి. అలాంటి వాటిలో కొన్ని –

వ్యక్తిగానూ, రచయితగానూ వామపక్ష భావజాలానికి ప్రభావితుడైన వెంకట్రామయ్య అలాంటి రచనల వల్ల సమాజాన్ని, ప్రజల్నీ ఎంతవరకు, ఏ రకంగా చైతన్యవంతం చేయవచ్చు అన్నదానికి....

"రచనల వల్ల సమాజాన్ని బాగుచేయొచ్చునని, దేశాన్ని ఉద్ధరించవచ్చునని నేను అనుకోవడం లేదు. అయితే – ప్రజలలో అధిక సంఖ్యాకుల మేలుకోరే వ్యవస్థని ఏర్పరచడానికి అవసరమైన అవగాహనని, చైతన్యాన్ని – ప్రజల్లో, కనీసం చదువుకున్న వాళ్ళలో




కలిగించడానికి సాహిత్యం ఒక సాధనంగా, చాతనైనవాడి చేతిలో ఆయుధంగా ఉపకరిస్తుంది.

“కమ్యూనిస్టు సిద్ధాంతాలని, మార్క్సిస్టు సూత్రాలని నేను కంఠతా పట్టలేదు. నా రచనల్లో నేనెప్పుడూ సిద్ధాంత ప్రవచనాలు, ఉపదేశాలు, సందేశాలూ చొప్పించలేదు. అయితే – డబ్బున్న వాడు మరింత ధనికుడి గాను, బీదవాడు నిరుపేద గానూ మారడానికి దోహ దం చేసే వ్యవస్థ కాక, ఒకడి శ్రమని మరొకడు సొమ్ము చేసుకొనే వ్యవస్థ కాక – అన్ని ఆస్తులూ, అన్ని సంపదలూ, అన్ని హక్కులూ, అన్ని అవకాశాలూ అందరూ

వై. రాంబాబు & శాయి

# రాచకొండ రచనా పురస్కారం

**న్యూవేవ్ కథారత్నం**

**శ్రీ డి.వెంకట్రామయ్య గారికి**





అక్షరాలా ఆరు వేల రూపాయలు

కథానిలయం: **14-02-2010** : శ్రీకాకుళం

సమంగా పంచుకోవడానికి, కూడు, గుడ్డ, నీడ ప్రతి ఒక్కరికీ లభించడానికి వీలు కలి గించే వ్యవస్థ కావాలని నేను నిజంగా కాంక్షిస్తు న్నాను. నిజమైన కమ్యూ నిస్టు వ్యవస్థలోనే ఇటువంటి అవకాశాలు లభించగలవని ఇప్పటికీ నమ్ముతున్నాను. ఇక్కడో మాట చెప్పాలి. ఏ సిద్ధాంతమూ, ఏ నీతీ, ఏ నిర్వచనమూ, ఏ తత్వమూ కూడా సంపూర్ణ సత్యాలు కావు. సర్వకాల, సర్వ ప్రపంచ సమ్మతాలు కావు. రాజకీయ సిద్ధాంతాలూ అంతే! సామాజిక, వైజ్ఞానిక సిద్ధాంతాలూ అంతే! మార్క్సిజమైనా మావోయిజమైనా మరో టయినా దేశ కాల పరిస్థితుల్ని బట్టి మారాల్సిందే! పాత నిజాల నిగ్గు కొత్త అనుభవాల కొలబద్దలతో తేల్చవలసిందే. పిడుక్కీ, బియ్యానికీ ఒకటే మంత్రం పనికిరాదు. పిడివాదం పనికిరాదు."

మంచి రచనకు నిర్వచనం ఏమిటన్న దానికి ఆయన ఎప్పుడూ చెప్పే సూటి సమాధానం....

"పాఠకుణ్ణి ఆనందింపజేయడమే కాకుండా అంతో ఇంతో ఆలోచింపచేసేదీ, మంచి ఆలోచనలు కలుగజేసేది మంచి రచన అని నేననుకుంటున్నాను. తన చుట్టూ వున్న సమాజ స్వరూపాన్నీ, అందులో వున్న మంచిచెడ్డల్నీ ఎంతో కొంత గ్రహించగల అవగాహన పాఠకుడికి కలిగించేది మరింత మంచి రచన అవుతుందని నేను నమ్ముతున్నాను. సామాన్య ప్రజల సంక్షేమ సాధనకు అణుమాత్రమైనా తోడ్పడగలిగితే – సాహిత్య రచన మరింత సార్థకం కాగలరని నేను భావిస్తున్నాను."

ఇకప్పుడు దిగంబర కవితోద్యమం, సాహిత్యంలో 'విరసం' ఎర్రబావుటా రచనల వెల్లువ, ఇటీవల కాలంలో స్త్రీవాద, దళితవాద ధోరణులు – వీటిమీద నిర్దిష్టమైన అభిప్రాయం.....

"మారే కాలంతోపాటు మారుతున్న పరిస్థితులతోపాటు సాహిత్య స్వరూపమూ, ప్రయోజనమూ, గమ్యమూ కూడా మారుతూ వుంటాయి. మారాలి. వర్తమాన తెలుగు సాహిత్యంలో స్త్రీవాద, దళితవాదాలు ప్రబలం కావడమన్నది చాలా సహజ

(మిగతా భాగం పత్రికలో చదవండి)

# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | **రసికరాజ తగువారము కామా?** | వసుంధర | . . . | రు. 72-00 | రు. 60-00 |
| 2. | **నేనూ-చీకటి** (నవల) | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 3. | **కాశీభట్ల వేణుగోపాల్ కథలు** | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 4. | **కథామహల్ - 2001** | 20 మంది రచయితలు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 5. | **బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు** | కవన శర్మ | . . . | రు. 75-00 | రు. 60-00 |
| 6. | **కథామహల్ - 2002** | 38 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 7. | **'రచన' కార్టూన్లు** | 79 మంది కార్టూనిస్టులు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 8. | **దిగంతం** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 9. | **మంచుపూవు** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 10. | **చిరునవ్వు వెల ఎంత?** *(హాస్య కథలు)* | వసుంధర | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 11. | **గణిత విశారద** *(చిన్నపిల్లల నవల)* | అవసరాల రామకృష్ణారావు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 12. | **హంసగీతం** *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 13. | **ఈతరం స్త్రీ** *(నవల)* | అర్నాద్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 14. | **కథావాహిని - 2003** | 32 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 15. | **తపన** *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 16. | **బంగారు రోజులు** *(నవల)* | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 17. | **ఇరాక్ డైరీ** | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 18. | **శ్రీరాముని దయచేతను..** *(నవల)* | వసుంధర | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 19. | **కథావాహిని - 2004** | 34 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 20. | **పసిడి మనసులు** | జి. జానకీశాస్త్రి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 21. | **వెన్నెల కురిసిన రాత్రి** | అక్కినపల్లి సుబ్బారావు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 22. | **కథ కంచికి....** | ఎం.ఎస్. ప్రకాశరావు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 23. | **కలకాలం నిలిచేది** | తటవర్తి రామచంద్రరావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 24. | **కథావాహిని - 2005** | 30 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 25. | **అర్ధానుస్వారం** | ఎన్. తారక రామారావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 26. | **'రచన' అనువాద కథలు** | 30 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 27. | **'రచన' అనువాద నవలలు** | ముగ్గురు రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 28. | **సాలెగూడు** www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 29. | **రమణీయం** | అనామకుడు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 30. | **కథావాహిని - 2006** | 27 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 31. | **కథాప్రహేళిక కథలు** | వివిన మూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 32. | **ఔనా...!** | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 33. | **చంద్ర కార్టూన్లు** | చంద్ర | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 34. | **విలువల వెల ఎంత?** | ఎలక్ట్రాన్ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 35. | **ఐసిసియు** (నవల) | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 36. | **శీలమా అది ఏమి?** | అనామకుడు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 37. | **ఘోష** | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 38. | **శంఖారావం** | తురగా జయశ్యామల | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 39. | **తెలుగు నాటక సాహిత్య-హాస్యరస పోషణ** | ఎన్. తారక రామారావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 40. | **బై...బై... పోలోనియా!** (నవల) | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 41. | **కథావాహిని - 2007** | 26 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 42. | **సైన్సు నడిచిన బాట** *(విజ్ఞాన వ్యాసావళి)* | కవన శర్మ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 43. | **కథావాహిని - 2008** | 24 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 45. | **అందేవ్ కథలు** | అందే గోపాలకృష్ణమూర్తి | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 46. | **శ్రీసుభా కథలు** | శ్రీసుభా | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 47. | **కథావాహిని - 2009** | 36 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 48. | **మా కుటుంబం** *(హాస్యరచనా తోరణం)* | కవనశర్మ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 49. | **కోతి రాతలు** *(ఇకిలింపుల హాస్య కదంబం)* | కవనశర్మ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 50. | **యవనిక** | వై.యస్.లత కథలు | . . . | రు. 150-00 | రు. 130-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిస్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P.** పద్ధతి లేదు. DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్ ట్రస్ట్
1.9.286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phones : 2707 1500 (0) 2707 7599 (R)
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044.
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020.